క్లుప్తంగా

సృజనాత్మకతను వెలికితీసే ప్రదర్శనలు



వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న కార్పొరేటర్లు

రామంతాపూర్: నారాయణ స్కూల్‌లో విద్యార్థులు రూపొందించిన నమూనాలతో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను సోమవారం కార్పొరేటర్లు కక్కిరేని చేతనహరీష్, బండారు శ్రీవాణివెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లతో వారిలోని సృజనాత్మక శక్తి బయటకు వస్తోందన్నారు. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదని, అందరిలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్కూల్ జీఎం గోపాల్ రెడ్డి, బాలపరమేష్, ప్రిన్సిపల్ సరిత అగర్వాల్, భవానీ పాల్గొన్నారు.

ప్రీతి పార్థివ దేహానికి నివాళి

బోడుప్పల్: పీజీ విద్యార్థిని డాక్టర్ ప్రీతి మృతి చెందడంతో బోడుప్పల్ వెస్ట్ బాలాజీహిల్స్ కాలనీలో సోమవారం విషాదఛాయలు అలుముకున్నాయి. తమ కళ్ల ముందు పుట్టి పెరిగిన ప్రీతి మృతి చెందడంతో ఆ కాలనీవాసులు జీర్ణించుకోలేకపోయారు. బోడుప్పల్, పీర్జాదిగూడకు చెందిన కార్పొరేటర్లు భూక్యా సుమన్ నాయక్, సుభాష్ నాయక్ గిర్నిబాయి తండాలో జరిగిన ప్రీతి అంత్యక్రియల్లో పాల్గొని ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు.

నేడు ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియాలో ఓపెన్ డే

ఉప్పల్: ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ జియో– ఇన్‌ఫార్మెటిక్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ)లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓపెన్ డే నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఉదయం 9 గంటల నుంచి ఆవరణలోకి విద్యార్థులను అనుమతించనున్నట్లు తెలిపారు. స్కూల్, కాలేజ్ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చిన్నారులకు పట్టాలు



అల్వాల్: ఓల్డ్ అల్వాల్‌లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సోమవారం పట్టభద్రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థ చైర్మన్ డాక్టర్ కే.సదానంద్, ప్రిన్సిపాల్ జ్యోతి హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అడుగడుగునా సాధన చేయాలని, అప్పుడే విజయం వరిస్తుందని అన్నారు. అనంతరం చిన్నారులకు పట్టాలు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ షివిలిరాయ్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అవసరమైన చోట ర్యాంపులు వేయండి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని శక్తి సాయినగర్ కాలనీ, మల్లికార్జున్‌నగర్ కాలనీలో నూతనంగా వేసిన సీసీ రోడ్డు క్యూరింగ్ పనులను సోమవారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ రోడ్డు ఇరువైపులా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మట్టితో చదును చేయాలని, అదేవిధంగా అవసరమైన చోట ర్యాంపులు వేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ స్రవంతి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రామారావు, స్థానిక నేతలు ఎస్వీ శ్రీనివాస్, పీఆర్.ప్రవీణ్, పరమేష్‌రెడ్డి, చిగుళ్ల మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల నుంచి రక్షణ కల్పిస్తాం

వీధి కుక్కల నుంచి ప్రజలకు రక్షణ కల్పిస్తామని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. కుక్కలతో ఎలా జాగ్రత్తగా ఉండాలో జీహెచ్‌ఎంసీ డాగ్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి భవానీనగర్, గ్రీన్‌హిల్స్ కాలనీలో సోమవారం అవగాహన కల్పించారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్, ఏఎంహెచ్‌వో డాక్టర్ స్వప్నరెడ్డి, వెటర్నరీ డాక్టర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోండి



ఉప్పల్: ఉప్పల్‌లోని లక్ష్మీనారాయణ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సందర్శించారు. కొంత మంది మహిళలకు కంటి అద్దాలు అందజేసి క్వాలిటీని చెక్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటి వెలుగును అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



మల్లికార్జుననగర్‌లో మాట్లాడుతున్న బీజేపీ నేత ఎం.బాల్‌లింగం



మచ్చబొల్లారంలో మాట్లాడుతున్న సదానంద్‌గౌడ్

అల్వాల్/గౌతంనగర్: అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారంలోని బాలాజీ రైస్‌మిల్ వద్ద సోమవారం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ జరిగింది. మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ సదానంద్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. నాయకులు దండుగుల వెంకటేష్, ఆనంద్, ప్రకాష్ చౌదరి, మహేష్, మల్లికార్జున్ యాదవ్, ప్రతిభ, అర్జిత్, తిరుపతిరెడ్డి, గోపి, బాలకృష్ణ, పద్మిని తదితరులు పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో..

రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీజేపీ నేత ఎం.బాల్‌లింగం అన్నారు. ఆదివారం రాత్రి మల్లికార్జునగర్ కాలనీలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఈసం రాకేష్ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్‌ముదిరాజ్, ధన్‌రాజ్, మాశెట్టి అనీల్‌గుప్త, గణేష్, చందు, ప్రకాష్, మనోజ్ తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మల్లాపూర్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. నాచారం హెచ్‌ఎంటీనగర్‌లో శక్తికేంద్ర ఇన్‌చార్జి అనితా పద్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజాగోస– బీజేపీ భరోసాకు ఆయన హాజరయ్యాయి. డివిజన్ అధ్యక్షుడు మల్కా ప్రకాష్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు, బీజేపీ సమన్వయకర్త రాగిరి మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గోపాల్‌గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు నవీన్, చంద్రమౌళి, గోపీ, శ్రీధర్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు కిరణ్, మహేష్, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో దేశాభివృద్ధి

మౌలాలి: గీతానగర్‌లో శక్తికేంద్రం ఇన్‌చార్జి అఖిల్ ఆధ్వర్యంలో ప్రజాగోస – బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ మాట్లాడుతూ.. బీజేపీ ఆధ్వర్యంలోనే దేశాభివృద్ధి జరుగుతోందన్నారు. రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందన్నారు. ప్రజలకు న్యాయం జరిగేంత వరకు బీజేపీ పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు. కాలనీవాసులు కృష్ణమూర్తి, అమర్‌నాథ్, పవన్ ఉన్నారు.

రాజకీయాలకు అతీతంగా..

అల్వాల్: సమస్యల పరిష్కారానికి బీజేపీ కృషి చేస్తోందని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రచార కార్యదర్శి జిల్లెల రవియాదవ్ అన్నారు. అల్వాల్‌లో దినకర్‌నగర్‌లో బీజేపీ నేత లావణ్యకృష్ణ నివాసంలో కాలనీవాసులు, మహిళా సంఘాల నాయకులు, వివిధ కాలనీ సంఘాల ప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అల్వాల్‌లోని వివిధ కాలనీ సంఘాలు, మహిళా సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ సంఘాలు, మాజీ ఆర్మీ జవాన్లు సత్యనారాయణ, సెల్వం, కృష్ణరావు, ఉమాపతి, రాంబాబు, బాబురెడ్డి, మహిళా సంఘాల సభ్యులు పావని, స్వప్న, విజయ, దమయంతి, రాణి, విమల, జమున పాల్గొన్నారు.



నాచారం హెచ్‌ఎంటీనగర్‌లో మాట్లాడుతున్న ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్



అల్వాల్‌లో ఆత్మీయ సమ్మేళనంలో జిల్లెల రవియాదవ్

చిత్రలేఖన పోటీలతో ప్రకృతిపై అవగాహన



చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు

బోడుప్పల్: రాష్ట్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో బోడుప్పల్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించడంపై విద్యార్థులకు ప్రకృతిపై అవగాహన కలుగుతుందన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. విజేతలను 10 రోజుల్లో ప్రకటించి జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేస్తారన్నారు.

యువతి పెళ్లికి ఆర్థిక సాయం



కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ నవోదయనగర్ కాలనీకి చెందిన గడ్డపురం పోచమ్మ, ఐలయ్య దంపతుల కుమార్తె సులోచన వివాహానికి బీఎల్‌ఆర్ ట్రస్టు చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్టు సభ్యుడు గుమ్మడి జంపాల్‌రెడ్డి సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. సంపత్, మనీష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఆశీస్సులు

ఉప్పల్: పిర్జాదిగూడలో జరిగిన హైకోర్టు ఏజీపీ గోరిగే మల్లేష్ కుమారుడు జశ్వంత్, దీప్తిల వివాహ విందుకు హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వీరితో పాటు హైకోర్టు జడ్జీ కె.షరత్, జె.శ్రీనివాసరావు, తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ బి.వినోద్ కుమార్, తెలంగాణ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సోమ భరత్ కుమార్, రైల్వే బోర్డు సభ్యులు గోరిగే కృష్ణ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు

భవిష్యనిధిపై అవగాహన

కుషాయిగూడ: ఉద్యోగుల భవిష్యనిధిపై సోమవారం చర్లపల్లి పారిశ్రామికవాడలోని జెనెరా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్‌లో భవిష్యనిధి అధికారులు ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భవిష్య నిధి పెన్షన్, డిపాజిట్ లింక్డ్ బీమా వంటి పథకాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి చక్రా శ్రీనివాస్ అవగాహన కల్పించారు. భవన నిర్మాణాలు, ప్లాట్ల కొనుగోలు, వివాహ అవసరాల కోసం అడ్వాన్సులు ఎలా పొందాలో వివరించారు. ఈఎస్‌ఐ ఇన్‌స్పెక్టర్ శశిభూషణ్, అధికారులు పి.శ్రీనివాస్, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్-320సీ డిస్ట్రిక్ గవర్నర్‌గా హరీష్‌రెడ్డి



మాట్లాడుతున్న హరీష్‌రెడ్డి

కుషాయిగూడ: లయన్స్ క్లబ్–320సీ గవర్నర్‌గా చర్లపల్లి పారిశ్రామికవాడకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కట్టంగూర్ హరీష్‌రెడ్డి గెలుపొందారు. పోటాపోటీగా జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఆయనతో పాటుగా డిస్ట్రిక్ వైస్ గవర్నర్–1గా కృష్ణప్రసాద్, వైస్ గవర్నర్–2గా ఇన్నారెడ్డి, సలహాదారులుగా భాస్కర్‌రెడ్డి, సూర్యనారాయణ, జీఏటీ వైస్ చైర్‌పర్సన్‌గా కొంపెల్ల కృష్ణమూర్తి, కేబినెట్ సెక్రటరీగా డాక్టర్ లక్ష్మీమూర్తి, కేబినెట్ ట్రెజరర్‌గా హరికృష్ణారెడ్డి, జాయింట్ సెక్రటరీగా ప్రభాకర్‌రెడ్డి, జాయింట్ ట్రెజరర్‌గా సుధాకర్, చీఫ్ కో ఆర్డినేటర్‌గా శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. అనంతరం వై.సుధాకర్, అప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, రాఘవయ్య, పైళ్ల మధుసూదన్‌రెడ్డి, శ్యాంప్రసాద్, సుందర్‌రావు, కేసరి శ్రీనివాస్‌రెడ్డి, సంపత్‌గౌడ్, రూపారెడ్డి, పావనిరెడ్డి, మంద సురేష్‌కుమార్ నియమితులయ్యారు.

ఎమ్మెల్యేకు వినతి

హబ్సిగూడ: ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎకరం స్థలం కేటాయించాలని, తాత్కాలికంగా పాలిటెక్నిక్ కళాశాలలో తరగతులు నిర్వహించేందుకు అనుమతి ఇప్పించాలని కోరుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుజాత, అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరుపతి సోమవారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారని వారు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

మల్కాజిగిరి: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయూ యూనియన్ మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి.శోభారాణి పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ నగర్‌లో జరిగిన సమావేశంలో సమ్మెకు పిలుపునిస్తూ కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. సెక్టార్ నాయకులు రమాదేవి, రాణి, శ్రీదేవి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు ఉన్నారు.



సమ్మె కరపత్రం ఆవిష్కరిస్తూ..

సీఫెల్ కాలనీ సమస్యలు పరిష్కరించండి

మల్కాజిగిరి: సమస్యలను పరిష్కరించాలని సీఫెల్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కోరారు. కాలనీ సంఘం అధ్యక్షుడు సుభాష్, సిద్ధి వినాయక దేవాలయం కమిటీ చైర్మన్ రంగారావు ఆధ్వర్యంలో కాలనీవాసులు సోమవారం ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్థానిక కార్పొరేటర్‌తో కలిసి కాలనీలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



మౌలిక వసతులు కల్పించాలని వినతి



కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేస్తూ..

అల్వాల్: ప్రకాష్‌రావునగర్ కానాజీగూడవాసులు సోమవారం స్థానిక కార్పొరేటర్ సబితకిషోర్‌ను ఆమె నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో మౌలిక వసుతులు, సీసీ రోడ్డు, వీధి దీపాలు, భూగర్భ డ్రైనేజీ తదితర వసతులు కల్పించాలని కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటానని కాలనీవాసులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు రాంరెడ్డి, సత్యనారాయణ, శ్రీధర్‌రావు, సదానందరెడ్డి, వెంకటేశ్వరరావు, తిరుపతిరావు, ప్రభాకర్, తిరుమల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లోప్రెషర్ సమస్య తలెత్తకుండా చూడాలి



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: డివిజన్ పరిధిలోని హెచ్‌బీకాలనీ ఫేస్–2లో తాగునీటి లో ప్రెషర్ సమస్యకు పరిష్కారం చూపాలని కార్పొరేటర్ ప్రభుదాస్ సిబ్బందికి సూచించారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు సోమవారం ఆయన కాలనీని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. తాగునీటి లో ప్రెషర్ సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కారం చూపాలన్నారు. అలాగే కాలనీలోని కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు పొడవును పెంచినట్లయితే లోతట్టు ప్రాంతంలో నీరు నిల్వకుండా ఉంటుందని తెలిపారు. అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కొంపల్లి చంద్రమోహన్, బాలరాజు, నాయుడు, సురేష్‌బాబు, రమేష్, వెంకట దినేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన అంబేడ్కర్ సంఘం నేతలు

బోడుప్పల్: బోడుప్పల్‌లోని దళితులకు చెందిన అసైన్డ్ భూములను ల్యాండ్ పూలింగ్ కింద ప్రభుత్వం తీసుకుని అభివృద్ధి చేసి ఇవ్వాలని కోరుతూ అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు మంత్రి కేటీఆర్, మల్లారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కలిసి ఎకరానికి వెయ్యి గజాల లెక్కల భూమి ఇవ్వాలని కోరగా, ప్రభుత్వం ఎకరానికి 600 గజాల చొప్పున ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సంఘం ప్రతినిధులు వెల్లడించారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చిన్నింగల్ల కుమార్, కార్పొరేటర్ చీరాల నర్సింహ, ప్రతినిధులు మీసాల యాదగిరి, చంటి శ్రీను, కామగల్ల నర్సింహ, మీసాల కృష్ణ, రాపోలు రామస్వామి తదితరులు ఉన్నారు.



కేటీఆర్‌కు వినతి పత్రం అందజేస్తున్న అంబేడ్కర్ సంఘం నేతలు

సీనియర్ సిటిజన్స్ సందడే సందడి



కాకతీయనగర్ సీనియర్ సిటిజన్ ప్రథమ వార్షికోత్సవం

అల్వాల్: వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ కాలనీలో స్థానిక సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వెస్ట్ కాకతీయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆవరణలో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమానికి కాలనీకి చెందిన సీనియర్ మహిళలు, సీనియర్ సిటిజన్స్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు బాలగంగాధర్‌రావు మాట్లాడుతూ 80 ఏళ్లు పైబడిన వారు కూడా ఎంతో ఉల్లాసంగా ఉంటున్నారన్నారు. గతేడాది ఫిబ్రవరి 26వ తేదీన తమ సంస్థ ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందినట్లు చెప్పారు. సంస్థ కార్యదర్శి అర్జునుడు రచించిన 'సీనియర్ సంఘం మనలను పిలిచినది' అనే గేయాన్ని కోశాధికారి ఆర్.అశోక్‌కుమార్ ఆలపించారు. అనంతరం ఏర్పాటు చేసిన నవ్వుల సాయంత్రం కార్యక్రమానికి ప్రముఖ హాస్య అవధాని జె.వి.లక్ష్మీ నరసింహం హాజరై ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు.

స్వీయ రక్షణకు మార్షల్ ఆర్ట్స్

రామంతాపూర్: శ్రీనివాసపురంలోని కవిత తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కేటీపీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 102 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ కరాటే గ్రాండ్ మాస్టర్ ఎం.జయంత్‌రెడ్డి బంగారు, వెండి, రజత పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వీయ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ కవిత, ఉపేందర్, ఉమామహేశ్వర్‌రావు, వేణుగోపాల్, శ్రీకాంత్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



పోటీల్లో విద్యార్థులు

అంతరాష్ట్ర బదిలీలు చేపట్టాలి

మల్కాజిగిరి: అంతరాష్ట్ర బదిలీలు చేపట్టాలని తెలంగాణ ఎంప్లాయిస్ వర్కింగ్ ఎట్ ఏపీ ఉద్యోగుల సంఘం నాయకులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు బుచ్చయ్య, డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అంతరాష్ట్ర బదిలీలు చేపట్టాలని రెండు రాష్ట్రాలు సర్క్యులర్ మెమో జారీ చేశాయన్నారు. రెండు రాష్ట్రాల్లో ఉద్యోగులు బదిలీల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. మాధురి, ఉష, ధర్మేందర్, శంకర్, కృష్ణ, రమేష్ ఉన్నారు.





నాచారంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నేతలు

సైఫ్‌ను ఉరితీయాలి

మల్లాపూర్: వైద్య విద్యార్థి డాక్టర్ ప్రీతి మృతికి కారకుడైన సైఫ్‌ను ఉరితీయాలని నాచారం డివిజన్ బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి నాచారంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రకాష్, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవినాయక్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, మహిళా కన్వీనర్ అనితారెడ్డి, నవీన్, గోపీ, నవీన్‌గౌడ్, అభిషేక్, శ్రీమూర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సైఫ్‌ను కఠినంగ శిక్షించాలి

కుషాయిగూడ: పీజీ విద్యార్థి డాక్టర్ ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని ఏఐవైఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. ఈసీఐఎల్ చౌరస్తాలో ఏఐవైఎఫ్ నాయకులు సోమవారం నిరసన ధర్నా నిర్వహించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి.సత్యప్రసాద్, సతీష్‌కుమార్, నాగరాజు, అబ్దుల్ ఘని, సుజాత, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఈసీఐఎల్ చౌరస్తాలో ఏఐవైఎఫ్ నాయకుల నిరసన

పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

హబ్సిగూడ: ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు సోమవారం హబ్సిగూడలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, నర్సింగ్‌రావు, బీవీ.చారి, నరేష్ ముదిరాజ్, రాజు, చంద్రమౌళి, వెంకటేష్, విజయ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

స్థలాల సమస్య పరిష్కారానికి రిలే నిరాహార దీక్ష



రిలే నిరాహార దీక్షలో మహిళలు

బోడుప్పల్: స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆర్‌ఎస్‌ఎస్ కాలనీలో సోమవారం వక్ఫ్ బోర్డు బాధితుల జేఏసీ ఆధ్వర్యంలో రెండో రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. దీక్షలో పావని, శోభ, భావన, వినోద్ కుమార్, లీల మురళీధర్‌శర్మ తదితరులు ఉన్నారు.